## గుడుంబా మానిన వారికేఇవ్వాలి



శివలాల్‌నగర్‌లోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

అబిడ్స్, సెప్టెంబర్ 30 : ధూల్‌పేట శివలాల్‌నగర్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ధూల్‌పేట పునరావాస సమితి ద్వారా గుడుంబా మానివేసిన కుటుంబాలకు అందజేయాలని గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే శనివారం శివలాల్‌నగర్‌లోని డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ ప్రాంతంలో నిర్మిస్తున్న 145 డబుల్ బెడ్‌రూం ఇండ్లను గుడుంబా మానివేసిన వారికి పునరావాస పథకం కింద అందజేస్తామని హామీలు ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇటీవల ఇతరులకు కేటాయిస్తున్నారని తెలిసిందని, ప్రభుత్వం హామీ ఇచ్చి ఇతరులకు కేటాయించడం తగదన్నారు. ఈ విషయమై ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి



జాంబాగ్‌లో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్

అబిడ్స్, సెప్టెంబర్ 30 : ప్రజా సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ పాటు పడుతుందని బీఆర్‌ఎస్ నాయకులు ఎం. ఆనంద్‌కుమార్ గౌడ్ అన్నారు. జాంబాగ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సహకారంతో గోషామహల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపట్టారన్నారు. ప్రజల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి పరిష్కారమయ్యేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సన్మానం



ఎగ్జిబిషన్ సొసైటీ నూతన కమిటీని శనివారం ఎగ్జిబిషన్ మైదానంలో మ హేష్ బ్యాంక్ డైరెక్టర్, రామాయణ మేళా చీఫ్ కన్వీనర్ గోవింద్ రాఠీ సన్మానించారు. ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు వనం సత్యేందర్, కార్యదర్శి బి. హనుమంతరావు, సంయుక్త కార్యదర్శి చంద్రజిత్‌సింగ్, కోశాధికారి రాజేందర్ కుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులు అశ్వక్ హైదర్, రాజేశ్వర్, వినయ్ కుమార్, శ్రీనివాస్, మహ్మద్ రహీముద్దీన్, అమర్‌జిత్, ఆనంద్ కుమార్‌లను శాలువాతో సన్మానించారు. గిరిదారి లాల్డాగా మనోజేశ్వర్ పాల్గొన్నారు.

**- అబిడ్స్, సెప్టెంబర్ 30**

**PUBLIC NOTICE**

The general public is hereby to informed that my clients **1) Mr. Vikram D Jain S/o Mr. Dilip Kumar Jain 2) Mr. Vikas D Jain S/o Mr. Dilip Kumar Jain and 3) Mr. Vipul D Jain S/o Mr. Dilip Kumar Jain** all are R/o Hyderabad, Telangana State. isIntending to **Purchase of the Property House bearing GHMC No.14-3-132, admeasuring 40.00 Sq.yards or 33.47 Sq.meters, Situated at Joshiwadi, Goshamahal, Hyderabad, Telangana State. With the owner Mr. C.Mallesh S/o Late. Mallaih @ C.Gandaiah,** R/o Hyderabad.T.S. If any person(s) having any right, interest or claim over the said property may contact the undersigned within (04) days from the date hereof with relevant documents, failing which sale deed would be executed and objections if any, received thereafter will not be entertained and deemed to have been waived.

Dt: 30/09/2023

**T.D.S. ASSOCIATES**
**C/o DHIRENDRA SINGH (Advocate), MOHAMMED SHUJAUDDIN ALIAS WASEEM**
SHOP No.5-6-3/24, MIM BUILDING DARRUSALAM, AGHAPURA, HYDERABAD.T.S.
**9490932931 , 9490467867.**

# విద్యార్థులకు సదస్సులు ఉపయోగకరం

**తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్**

సుల్తాన్‌బజార్, సెప్టెంబర్ 30 : శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధిపై సైన్స్ విద్యార్థులకు సదస్సులు ఉపయోగపడుతాయని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ అన్నారు. శనివారం మాసాబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ పీజీ కళాశాలలో '' శాస్త్రీయ, సాంకే తిక విజ్ఞానంలో ఇటీవల ఆవిష్కరణలు '' అంశంపై ఒక్కరోజు అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు సదస్సు సావనీర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సైఫాబాద్ కళాశాలలో విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రం గాల్లో జరుగుతున్న అభివృద్ధిపై అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ సదస్సు నిర్వహించడం అభినందనీయమ న్నారు. విద్యార్థులు ఇతర దేశాల్లో నూతన శాస్త్ర సాంకే తికతను అందిపుచ్చుకునేందుకు దోహదం చేస్తుందని అన్నా రు.

**దేశం ముందడుగు వేస్తున్న తరుణంలో ..**

సదస్సు చైర్మన్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ.. భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో ముందడుగు వేస్తున్న తరుణంలో ఈ సదస్సును నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు.శాస్త్ర సాంకేతిక రంగంవైపు సైఫాబాద్ సైన్స్ కళాశాల విద్యార్థులు ముందడుగు వేసేందుకు సదస్సు ఉప యోగపడుతుందన్నారు. ఈ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి తెలంగాణ రాష్ట్రం నుంచి 69 మంది విద్యార్థులు, పరిశోధకులు, అ ధ్యాపకులతో పరిశోధనా పత్రాలు వచ్చాయన్నారు. 27 మంది ఓరల్ ప్రజెంటే షన్, 42 మంది పోస్టర్ ప్రజెంటే షన్‌లో పాల్గొన్నార న్నారు. సహకరించిన కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, పీజీ,యూజీ విద్యార్థులు, ఆర్థిక సహాయాన్ని అందించిన ఎస్‌బీఐ, విశ్వ విద్యాలయ డీన్, సైఫాబాద్ సైన్స్ కళా శాల అలుమ్ని అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సదస్సులో అమెరికా టుస్కీగీ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ కె విజయరంగరి, సీఎస్‌ఆర్ సీమ్యాప్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ జె కోటన్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ కెఎల్‌ఎఫ్ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ బుర్రా విఎల్ఎస్ ప్రసాద్, నాగ్‌పూర్ సీఎస్ఐఆర్ నీరి ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ పి.నాగబాబు ముఖ్య వక్తలుగా విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పూణే ఎస్.పి. విశ్వ విద్యాలయం డాక్టర్ విద్యా పటేల్, ట్రీచి కావేరి కళాశాల డాక్టర్ ఎస్ గౌరి, సీఎస్ఐఆర్, సీఐఎంఏపీ పరిశోధనా కేంద్రం సీనియర్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ జె కోటేష్‌కుమార్, సదస్సు కన్వీనర్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాకర్ట్ ఎస్.నవనీత, కో – కన్వీనర్ డాక్టర్ ఎం.వెంకటర మణ పాల్గొన్నారు. నలుగురు ఉత్తమ మౌఖిక సమర్పకులు,నలుగురు ఉత్తమ పోస్టర్ సమర్పకులు, ఉత్తమ ఓరల్ అండ్ పో స్టర్ ప్రజెంటేషన్ చేసిన వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.



మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్




సదస్సు సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్‌నాయక్

# ర్యాలీ శాంతియుతంగా జరుపుకోవాలి



పరదాగేటు వద్ద మైత్రి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు



సమావేశంలో మాట్లాడుతున్న సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు

అబిడ్స్, సెప్టెంబర్ 30 : మిలాద్ ఉన్ నబీ ర్యాలీ శాంతియుతంగా జరుపుకోవాలని అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ టి. నరసింహ రాజు కోరారు. మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకొని కింగ్ కోఠి పరదాగేటు వద్ద నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. పండుగ సందర్భంగా అన్ని ప్రాంతాల్లో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, నారాయణగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సై సుమన్ కుమార్ పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 30 : బేగంబజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో శనివారం ఆమన్ పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వ హించారు.

సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ నమిండ్ల శంకర్, ఆమన్ పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చీటింగ్ కేసులో భార్యాభర్తలకు జైలు

**● రూ.15వేల చొప్పున జరిమానా**

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ) : మేడ్చేల్ ప్రాంతంలో విల్లాల నిర్మాణం కోసం జరిగిన లావాదేవీల్లో డబ్బులు తీసుకుని మోసం చేసిన భార్యాభర్తలు సదాశివుని లైతా, సదాశివుని సాయిరామకృష్ణలకు 4ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ.15వేల చొప్పున జరిమానా విధిస్తూ 12వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జి.ఈశ్వరయ్య శనివారం తీర్పు వెల్లడించారు. జరిమానా చెల్లించని సమక్షంలో మరో ఆరు నెలలు పాటు అదనంగా శిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సీసీఎస్ పోలీసు స్టేషన్ పరిధిలో 2016లో నమోదైన కేసును సుదీర్ఘంగా విచారించిన కోర్టు శిక్ష విధించింది. అదేవిధంగా తాళ్ల రాకేష్‌కుమార్, కె.శ్రీనివాస్‌లకు రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.5 వేల చొప్పున జరిమానా విధించారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందుతులు పరారీలో ఉన్నారు. సీసీఎస్ అధికారి ఎన్‌ఎల్‌ఎన్.రాజు కేసు నమోదు చేసి కోర్టుకు చార్జిషీట్ దాఖలు చేశారు. పద్మజ, నైనా జైన్ కలిసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ క్రిష్ణయ్య సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసిన పిదప నిందితుల తరపు న్యాయవాది క్రాస్ ఎగ్జామినేషన్‌ను పూర్తి చేశారు. మేడ్చెల్‌లో విల్లాలను నిర్మించేందుకు రూ.84,25,000 డబ్బును ప్రామిసరీనోటులో భార్యాభర్తలిద్దరూ గ్యారెంటర్లుగా సంతకాలు చేసి ఇచ్చినట్లు విచారణలో రుజువుకావడంతో శిక్షలు ఖరారు అయ్యింది. ఈ కేసుకు సహకరించిన ఏసీపీ ఎన్.అశోక్‌కుమార్, అధికారులను డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.శిల్పవల్లి అభినందించారు.

## 3 నుంచి 6వరకు ఎల్బీ స్టేడియంలో కుస్తీపోటీలు

రవీంద్రభారతి, సెప్టెంబర్ 30 : భారత వ్యాయామశాల స్పోర్ట్స్ చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 3 నుంచి 6 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్న 1 గంట వరకు మోడీ కేసరి పేరుతో కుస్తీ పోటీలు – 2023 ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సాయిరాంయాదవ్ తెలిపారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పోటీలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సాయిరాంయాదవ్ మాట్లాడుతూ.. కుస్తీ పోటీలకు సంబంధించి 3 న పోటీదారులకు శారీరక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బరువు కేటగిరిలో 50 కేజీలు నుంచి 125 కేజీల పోటీల్లో ప్రైజ్ మనీ రూ.2 వేల నుంచి 10 వేలు, కాకా బాల్ కేసరి టైటిల్ – యు16, 42, 46 కేజీల విభాగంలో ప్రైజ్ మనీ రూ.3 వేల నుంచి 15 వేలు, వీర సావర్కర్ యువ కేసరి టైటిల్, ఆల్ ఇండియా నేషనల్ ప్లేయర్స్ బౌట్, 65,75 కేజీల విభాగంలో ప్రైజ్ మనీ రూ.10 వేల నుంచి 50 వేలు, ఆఖరుకు 80 నుంచి – 110 కేజీల విభాగంలో రూ.11వేల నుంచి లక్ష ప్రైజ్ మనీతో పాటు మోడీ కేసరి టైటిల్‌ను గెలుచుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు పిట్టల చంద్రశేఖర్, కొంపల్లి అరవింద్‌కుమార్, సంతోష్ పైల్వాన్, గులాబ్‌సింగ్ సలాం పైల్వాన్ ,అస్లాం, సురేశ్ పాల్గొన్నారు.

## యువకుడి మృతదేహం లభ్యం

కార్వాన్, సెప్టెంబర్ 30 : ఓ యువకుడి మృతదేహం లభ్యమైన ఘటన టప్పాచబుత్ర పీఎస్ పరిధిలో శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై అంబేద్కర్ తెలిపిన వివరాల ప్రకారం పోలీస్‌స్టేషన్ పరిధిలో 35 ఏండ్ల యువకుడి మృతదేహం పడి ఉందని స్థానికులు అందించిన సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతదేహాన్ని గుర్తు పడితే టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని కోరారు.